# ధర్మపోరాటం

వీధిదీపాలు వెలుగులో భాగ్యనగరం కాంతివంతంగా కన్పిస్తోంది. విశాలగగనంలో చందమామ విరగబడి నవ్వుతున్నాడు. చల్లని వెన్నెల కాంతిపుష్పాల్ని యావత్ భూమండలంపై రువ్వుతున్నాడు. అప్పుడు సమయం అర్ధరాత్రిని సమీపించినట్టు సూచిస్తోంది. బిర్లామందిరానికి చేరువలో ఉన్నది ఆదర్శనగర్. ఆదర్శనగర్‌లోని ఒక యింట్లోంచి దివ్య బయటికి వచ్చింది.

ఊరు నిదరోయిన వేళ మేల్కొన్న ఆమె ప్రశాంతంగా నడుస్తోంది. తను కోరుకున్న గమ్యాన్ని చేరబోతున్న ఉత్సాహం ఆమె నడకలో వుంది. ఇరవై నిముషాలు గడిచేలోపుగా అక్కడికి చేరువలో వున్న పోలీస్‌స్టేషన్‌కి చేరుకుంది ఇరవై ఆరేళ్ల వయస్కురాలైన దివ్య.

ముందుగా తెచ్చి వుంచుకున్న ఫ్లాస్కులోని టీని మూడు కప్పుల్లో పోసుకొని త్రాగుతున్నారు యస్సై రవీంద్రా... కానిస్టేబుల్లిద్దరూ! ఆకాశం నుంచీ రాలిపడ్డ తారకలా, నిండు యవ్వనంతో మిసమిసలాడే ఆమెను చూసి ఒక్క నిముషం పాటు ఆశ్చర్యపోయారు. అర్ధరాత్రి పూటా ఆడది... అంత ధైర్యంగా పోలీస్‌స్టేషన్‌కి ఒంటరిగా రావడం ఆ ముగ్గురి సర్వీసులో ప్రప్రథమంగా జరిగిన వింత.

యస్సై రవీంద్ర వయసు మూడు పదులే అయినా, వుద్యోగ నిర్వహణలో అనుభవం వయసు రెండేళ్లే అయినా నిజాయితీగా వ్యవహరించే స్ట్రిక్ట్ ఆఫీసర్ అనే పేరు వుంది.

తాగుతున్న టీ కప్పుని టేబుల్‌పై పెట్టి తనకు ఎదురుగా వున్న కుర్చీ చూపుతూ "ప్లీజ్ సిడౌన్ మేడమ్" అన్నాడు రవీంద్ర ఆమె ఫీలింగ్స్ గమనిస్తూనే.

ఆమె స్థిమితంగా కుర్చీలో కూర్చుంది. రవీంద్ర కనుసైగతో హెడ్‌కానిస్టేబుల్ రహీమ్, ఆమె చెప్పబోయే విషయాలు నోట్ చేసుకోవడానికి ప్రిపేరయ్యాడు.

పైన ఫాన్ తిరుగుతున్నా ఆమె ముఖమంతా స్వేదబిందువులలుముకున్నాయి. యస్సై రవీంద్ర ఆ విషయం గమనించాడు.

"కలవరపడక వచ్చిన పనేమిటో చెప్పమ్మా!" అన్నాడు సిగరెట్ వెలిగించుకుంటూ.

"యస్సైగారూ... ఆదర్శనగర్లోని నూట ఇరవై మూడో నెంబర్ యింట్లో హత్యజరిగింది!"

పీల్చిన పొగని బయటికి వదలకుండా మింగేసి, "ఐసీ మీరు చూసారా?" అడిగాడు రవీంద్ర.

"లేదు ఆ హత్య నేనే చేసాను!"

"...........!"

ఆమె ఆ మాట అన్న తరువాత నాలుగుక్షణాల పాటు యస్సై రవీంద్రతో పాటు కానిస్టేబుళ్లు కూడా స్థాణువులయ్యారు. ముందుగా తేరుకున్న రవీంద్ర...

"మీరు చెప్పేదీ..."

"నిజమే సార్! ఆ హత్య చేసింది నేనే. చంపింది ఎవరినో కాదు. రెండు నెలలక్రితం నా మెడలో మూడు ముళ్లు వేసిన మగాణ్ణి!"

"మీ భర్తను మీరే చంపారా?!"

"అవునూ... అవునూ... అవును!"

యస్సై అనుమతి కోసం ఎదురుచూడకుండా త్రి నాట్ టూ(కానిస్టేబుల్) ఆమె చేతికి సంకెళ్లు వేశాడు.

"మీరు చెప్పింది ఎంతవరకూ నిజమో విచారించేంత వరకూ మా కస్టడీలో వుండక తప్పదు."

త్రీ నాట్ టూ! ఈమెను లాకప్‌లో వుంచి నువ్విక్కడే వుండు." అనేసి యస్సై రవీంద్ర హెడ్‌కానిస్టేబుల్ని వెంటతీసుకుని ఆదర్శనగర్ నూట యిరవై మూడవ నెంబరు యింటికి బయలుదేరాడు.

ఆమె చెప్పిన ప్రకారమే ఆ యింట్లో విశ్వమోహన్ విషప్రయోగం వలన హత్యగావింపబడ్డాడు. తెల్లవారే లోపున యథావిధిగా జరుపవలసిన శవపరీక్షలన్నీ దగ్గరుండి జరిపించాడు యస్సై రవీంద్ర.

ఉదయం ఎనిమిది గంటలకి విశ్వమోహన్ మేనత్త పార్వతీ, మామగారైన శంకరయ్యా ఏడుస్తూ వచ్చారు.

మేనల్లుడి మరణం పట్ల ప్రగాఢ విచారాన్ని శోకమూర్తులై ప్రకటించుకున్నారు.

"విశ్వమోహన్ హత్య చేయబడ్డాడు! అతని భార్యే స్వయంగా ఆ విషయాన్ని మాకు చెప్పింది" రవీంద్ర అనగానే, "అలాగా! నెరజాణ ఎంతకు తగించింది? అమాయకురాలిలా వుండేది. పెళ్ళై రెండు నెలలు యింకా పూర్తి కాలేదు. మా వాడ్ని పొట్టన పెట్టుకుంది. యస్సైగారూ! దాన్ని చిన్నశిక్షతో విడిచిపెట్టకండి. ఉరిశిక్ష పడేలా చూడండి బాబూ! విశ్వమోహన్‌కి మేనత్తను మాత్రమే కాదు. వాణ్ణి పెంచిపోషించిన తల్లిలాంటిదాన్ని. నా మనోవేదన కాస్త గుర్తించండి!"

పార్వతి బాధను గ్రహించాడు రవీంద్ర.

"ఆవేశపడకండమ్మా! నేరస్తులు చట్టంనుంచి సులువుగా తప్పించుకోలేరు. ఆమె చేసిన నేరానికి శిక్ష తప్పదు." అంటూ పార్వతి దంపతుల్ని ఓదార్చాడు. ఫార్మాలిటీస్ అన్నీ ముగిశాక డెడ్‌బాడీని వారికి ఒప్పజెప్పి స్టేషన్‌కి వచ్చాడు రవీంద్ర.

"నీ పేరేమిటీ?" లాకప్‌లో వున్న దివ్యను అడిగాడు.

"దివ్య!"

"నీ భర్త శవానికి అంత్యక్రియలు చేస్తారు. నీ కోసం మీ వాళ్ళెవరు రాలేదు..."

"నా పుట్టింటి వాళ్ళకి యింకా ఈ విషయం తెల్సి వుండదు యస్సైగారూ!"

"అడ్రస్ చెప్పు. నేను కబురు చేస్తాను. పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా కాదు. మానవత్వం గల మనిషిలా!"

"థాంక్స్! తలచెడిన కూతుర్ని చూసి తల్లడిల్లిపోయే సగటు తల్లిదండ్రులు నావాళ్ళు. వాళ్ళకి వున్న సమస్తం ధారపోసి నన్నో యింటిదాన్ని చేశారు. ఎవరి పంచనో తలదాచుకుంటున్న వారికీ విషయం తెలియజేసి మరింత బాధించడం నాకెంతమాత్రమూ యిష్టం లేదుసార్! నా తలరాత ఎలా రాసి వుంటే అలాగే జరుగుతుంది" అంది దివ్య నిశ్చయంగా.

రవీంద్ర ఆమెను చూసి ఆశ్చర్యపోయాడు. భర్తను విషప్రయోగంతో చంపిన హంతకిలా కన్పించడం లేదు అతని కళ్ళకి! ఆ హత్యచేయడానికి వెనుక ఆమెను ఉసికొల్పిన కారణాల్ని కనుక్కోవాలనుకున్నాడు. చూపులకి చదువుకున్నదానిలా వుంది. పెద్ద శిక్ష పడుతుందని తెలిసి మరీ హత్యచేసిందంటే బలీయమైన కారణాలేవో వుండివుంటాయి. దివ్యనుండీ అవి రాబట్టే ప్రయత్నంగా, మరోసారి నిశితంగా ఆమె వదనంలోకి చూసాడు. విధవరాలైనదన్న విచారం ఏమాత్రం వున్నట్టనిపించలేదు. నిర్వికారంగా నిర్మలంగా వున్నదామె.

గత చరిత్రలలోని స్త్రీ వివాహితురాలయ్యాక.. భర్త త్రాగుబోతైనా, తిరుగుబోతు అయినా అనుమానస్తుడైనా అభిమానస్తుడైనా... సఖ్యతగా సుఖంగా వున్నా... సదా కోపతాపాలతో కష్టాల కాపురాన్ని అందించినా పతియే ప్రత్యక్ష దైవంగానూ... పతియే గతి తప్ప అన్యులు ఆదరించరనే భావనతో మంచిచెడుల్ని సహనంతో భరిస్తూ ఫలితంగా అబల అనే ముద్రకు గురికాబడింది. అఫ్‌కోర్స్, అవసరార్థం ఆదిశక్తిగానూ పేరుగాంచింది. అన్నివిధాలా ఔన్నత్యాన్ని సంతరించుకున్న స్త్రీ నాటినుంచి నేటి వరకూ జన్మతహా అబల. పురుషాధిక్యత ముందు తలఒగ్గక తప్పడం లేదు. అదే

– ఇంగువ కరుణ

సాంప్రదాయంగా అమలులో వుంది. మరి దివ్యకూడా ఆ కోవకు చెందినదే కదా?

సాంప్రదాయ విరుద్ధంగా తన ఐదవతనాన్ని చేజేతులారా చెడుపుకున్నదేం? ప్రతి సమస్యకీ ఓ పరిష్కారం వుంటుంది. పరిష్కారం లేని సమస్యల్ని జీవితంలకి కోరి ఆహ్వానించకూడదు. కోరకనే అటువంటి సమస్య ఎదురైతే దానికి పరిష్కారం ప్రాణం తీసేంత దారుణంగా వుండకూడదు. ఏదిఏమైతేనేమి ముందు భవిష్యత్తును మూర్ఖంగా నాశనం చేసుకుంది దివ్య. ఎన్నోరకాల కేసులు చూచాడు యస్సై రవీంద్ర. అందులో కొన్ని హత్యకేసులూ లేకపోలేదు. కానీ 'భర్తను చంపిన భార్య'గా దివ్య కేసు రవీంద్రకు తొలిసారి సీల్ చేయవలసిన పరిస్థితి ఏర్పడంటంతో దివ్య గురించి కాస్త ఎక్కువగానే ఆలోచించసాగాడు. ప్యాకెట్టు సిగరెట్లు పూర్తిగా అయిపోయాయి.

"త్రి నాట్ టూ!"

"యస్సార్!"

"టీ వుందా?"

"ఉందిసార్! యిమ్మంటారా?"

"రెండు కప్పుల్లో పట్రా"

త్రి నాట్ టూ రెండు కప్పులలో టీ పోసి పట్టుకొచ్చాడు. యస్సై ఒక కప్పు అందుకొని మరో కప్పు దివ్యకి యిచ్చాడు. టీ కప్పును తీసుకోవడానికి ముందు నిరాకరించినా తరువాత తీసుకుంది. టీ త్రాగడం పూర్తయ్యాక మళ్లీ ప్రశ్నలడగడం ప్రారంభించాడు యస్సై రవీంద్ర.

"చూడు! నీ భర్తను నువ్ చంపడానికి గల కారణాలేమిటో కాస్త వివరంగా చెప్పు. ఏమాత్రం వీలైనా నీకు పడే శిక్షలో కొంత తగ్గించే ప్రయత్నాలు చేస్తాను. ఏమంటావ్?"

"తప్పకుండా చెబుతాను సార్!"

నాకు పడబోయే శిక్షను తగ్గించుకోవడానికి కాదు. నాలా మరే స్త్రీ వైవాహిక జీవితం శిక్షలా భావించకూడదు ఏ స్త్రీ తన ఐదవతనాన్ని అంతం చేసుకో(కూడ)దు. కానీ నేను చేసానంటే అందుకు కారణం............

"ఏమిటో చెప్పు. న్యాయం నీ పక్షాన వుంటే, నా వంతు సహాయం చేస్తాను."

"నేను నేరస్థురాలినని నిర్ధారించడానికి సాక్ష్యాలు... చట్టానికి దొరికినా, నా మనస్సాక్షి నేను నిర్దోషివనే అంటోంది సార్. అలాంటి కృతనిశ్చయానికి వచ్చాకే అతణ్ణి హత్యచేసాను. ఎవరి సానుభూతే సహాయాలు అవసరం లేదు. చట్టం ఏ శిక్ష విధించినా అందుకు సంసిద్ధంగా వున్నాను."

"ఆడదానివని జాలి చూపించబోయాను"

"ఆ జాలే వద్దంటున్నాను. ఆడదానిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి గానీ, జాలిచూపిస్తూ మరింత కృంగదీయడం......"

"ఆల్‌రైట్... ఆల్‌రైట్!

అసలీ హత్య ఎందుకు చేసావ్?"

"మరోమార్గం లేక"

"అంటే?"


"నాదో చిన విన్నపము"

"ఏమిటది?"

"నాలాగ మరే యితర స్త్రీ భర్తను చంపుకునే దుస్థితికి చేరకుండా వుండాలంటే... నేను చెప్పబోయే నా కథని దినపత్రికలో ప్రచురింపజేయాలి."

"ఓ... కే... హత్యకు దారితీసిన ఆ కథనంతా త్వరగా చెప్పు" అన్నాడు యస్సై రవీంద్ర.

జీరబోయిన హీనస్వరంతో తన కన్నీటి కథ చెప్పసాగింది దివ్య.





## మారిన ప్రేమ

ఒలంపిక్స్‌లో అత్యధిక మార్కులు జిమ్నాస్టిక్స్‌లో తెచ్చుకున్న రుమేనియా క్రీడాకారిణి నాదియా కొమానెసి బాయ్ ఫ్రెండ్ సానెట్‌తో దేశం వదిలి పారిపోయి అతని వల్ల నానా ఇబ్బందులూ పడి ఇప్పుడు మరో కొత్త ఫ్రెండ్‌ని చూసుకుంది. బార్ట్ కూనర్ నా బాధలో మానసికంగా ఎంతో బలాన్నిచ్చాడు. ఇప్పుడు మేం ఎంతో అన్యోన్యంగా ఉంటున్నాం అంటోంది నాదియా.

"ఇప్పటికి సరిగ్గా సంవత్సరం క్రితం స్టేట్‌బ్యాంకులో క్లర్క్‌గా నాకు అపాయింట్‌మెంట్ వచ్చింది. వెంటనే జాబ్‌లో చేరాను. మా అమ్మానాన్నా ఎంతో కష్టపడి నన్ను చదివించారు. హృద్రోగంతో మంచం పట్టిన మా నాన్నగారు చేతికి అందివచ్చిన నా ఆసరా చూసుకొని వాలంటరీ రిటైరుమెంట్ తీసుకున్నారు. ఆ సందర్భంలో ఆయనకు ఆఫీసు వారిచ్చిన పైకాన్ని మొత్తం వెచ్చించి నాకు వివాహం చేయాలని నిశ్చయించుకున్నారు.

ఒక్కగానొక్క బిడ్డనైన నాకు ఏ లోటూ జరుగకుండా విశ్వమోహన్‌తో వివాహం జరిపించేశారు. అత్తవారింట అడుగుపెట్టాక భర్తని ఒప్పించి, ప్రతినెలా నా జీతాన్ని అమ్మానాన్నకి పంపించాలని ఆశపడ్డాను.

అందుకు నా భర్త అంగీకరించలేదు. ఆడపిల్లకి పెళ్ళిచేసి తమ బాధ్యతను నెరవేర్చుకున్నాక పట్నంలో పనిలేదనుకున్న అమ్మానాన్న మా పల్లెకు వెళ్ళిపోయారు. అక్కడే వున్న మా పెద్దమ్మగారింట్లో వుంటున్నారు.

కనిపెంచిన తల్లిదండ్రుల్ని కష్టకాలంలో ఆదుకోలేని అబలని. కనీసం తండ్రికి వైద్యం చేయించడానికైనా ఆర్థికంగా సహాయం చేయలేని నిస్సహాయురాలిని. జన్మనిచ్చిన వాళ్ళకు అవసానదశలో కడుపునిండా అన్నంపెట్టి అండగా నిలవని ఆడదానిగా పుట్టినందుకు, దుఃఖం కట్టలు తెంచుకున్న యేరులా ప్రవహించింది నాలో...!

నిర్బంధ జీవితానికి నా వ్యక్తిత్వాన్ని బలిపెట్టి అయినా సరే తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవాలని తాపత్రయపడ్డాను.

మా కొత్త కాపురం ఆదర్శనగర్‌లో ఆరంభించిన రెండు నెలల తరువాత ఒకరోజు సాయంత్రం ఆయన్ని అడిగేశాను.

"మా నాన్నగారి ఆరోగ్యపరిస్థితి అంతగా బావో లేదు. వారిని యిక్కడకు పిలిపించి వైద్యం చేయిద్దాం ఏమంటారూ?"

"నాకిష్టం లేదు"

"ఎందుకని?"

"ప్రతీదీ నీకు చెప్పాలా...?"

"డబ్బులు పంపుతానంటే వద్దన్నారు. పోనీ వాళ్ళనే పిలుద్దామంటే యిష్టం లేదంటున్నారు. మీ వాళ్ళు అడిగినంత కట్నం యిచ్చి, మీ గొంతెమ్మ కోరికలన్నీ తీర్చారు. మీకు ఏ లోటూ రానివ్వకూడదని వాళ్ళ దగ్గర ఉన్న సొమ్మంతా పెళ్ళికి ఖర్చుపెట్టేశారు. అటువంటి మగమహారాజు మా నాన్న. మృత్యుముఖంలో కొట్టుమిట్టాడుతుంటే, మీ యిష్టాయిష్టాలకు తలొగ్గి చేతగానిదానిలా వుండమనడం భావ్యమేనా?"

"నేను నీ మెడలో మూడు ముళ్ళూ వేసినపుడే నీ తల వొంచుకున్నావు. ఆ క్షణం నుంచీ నీ జీవితాంతంనాకూ, నా అభిప్రాయాలకూ తలవొంచి బ్రతుకు గడపాలనే దాని అర్థం!" అంటూ విశ్వమోహన్ వికటంగా నవ్వాడు.

"అందగాడివైన నీలో అణిగివున్న ఆ లోపాన్ని నా పాలిట శాపంలా భావించి సహజ స్త్రీ సహనాన్ని ప్రదర్శిస్తూ జీవితంతో రాజీ పడుతున్నాను. కానీ నీ మనస్తత్వం నీచాతినీచమైనదని తెలిసాక జీవితాంతం నీతో కలిసి వుండడం కష్టమని తెలుసుకున్నాను."

"అంటే... విడాకులు తీసుకుంటావా? అలా జరగడానికి నేను ఒప్పుకోను. నువ్వు కోర్టుకెక్కితే నా గుట్టు రట్టవుతుంది. పదిమందిలో నా పరువు పోతుంది."

"స్వార్థపరుడివైన నీ పరువు నిలబెట్టడం కోసం కన్నతండ్రిని కాటికి పంపలేను."

"ఆఫ్టరాల్ ఆడదానివి. నీ మొగుణ్ణి... మగాడిని కాదని అంతకుమించి నువ్వేం చేయ్‌గలవు?"

"ఆడది అశక్తురాలనుకోవడం అవివేకం. నన్ను రెచ్చగొట్టడం వలన నష్టపోయేది మీరే. భార్యనే ప్రేమా బాధ్యతా మీకు లేకపోయినా, భర్తగా మీ పట్ల నాకు ఉన్న గౌరవాన్ని నిలబెట్టుకోండి. ఏ భార్యాభర్త పరువుప్రతిష్టల్ని నాశనం చేయాలనుకోదు. మా నాన్న దగ్గర తీసుకున్న కట్నం డబ్బు తిరిగి యిచ్చేయండి. మీ యిష్టాన్ని వ్యతిరేకించను."

"ఆహా... గొప్పబుద్రే నీది. ముందు నీ జీతాన్ని యిస్తానన్నావు వద్దన్నాను."

ఆ తర్వాత ఏకంగా వాళ్ళను పిలిచి అట్టే పెట్టుకుందాం అన్నావ్.

అదీ యిష్టం లేదన్నాను.

వీక్ పాయింటుని స్ట్రాంగ్‌గా పట్టుకొని వాదించి విడాకులడిగావు!

ససేమిరా వీల్లేదన్నాను.

ఆఖరి అస్త్రంగా అత్తమామలిచ్చిన వరకట్నాన్ని తిరిగి యిచ్చేయ్ మన్నావు.

ఆడది అరచిగోలపెడుతూ అల్లిబిల్లి కథల్లి కల్లబొల్లి కన్నీరు కురిపిస్తే ఊహించనంత సానుభూతిని గుప్పించే సమాజంలో పుట్టిన సగటు ఆడదానివి కదూ నువ్వు! ఆ మాత్రం గొప్పబుద్ర తప్పక వుంటుంది.

ఆఖరి సారిగా చెబుతున్నాను విను. నువ్వీ గడపదాటి బయటికి వెళ్ళడానికి వీల్లేదు. నీ వాళ్ళెవ్వరూ ఈ యింటికి రావడానికి వీల్లేదు. నా యిష్టాన్ని ధిక్కరించేందుకు సాహసిస్తే నరికిపారేస్తాను జాగ్రత్త!" యింటికి బయటతాళం వేసి ఎటో వెళ్ళిపోయాడు విశ్వమోహన్. ఆ తరువాత యిద్దరం కొద్దిరోజులు మౌనంగా గడిపేశాము.

నిన్న రాత్రి తొమ్మిది గంటలకు బాగా తాగి యింటికి వచ్చాడు. అన్నం పెట్టమని ఆర్డరు జారీచేసాడు. విషాహారం పెట్టాను వొళ్ళు తెలియని మైకంలో వున్నాడేమో ఆ అన్న పూర్తిగా తిన్నాడు. కొద్ది నిముషాల్లో విషాహారం తన కార్యక్రమం ఆరంభించింది. నురగలు కక్కుకుంటూ నీళ్ళు తెమ్మని బ్రతిమాలినా నవ్వుతూ నిలబడ్డాను. విషాహార మహత్యం వలన బాధతో మెలికలు తిరిగిపోతూ డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళమని కోరాడు.

అతన్ని బెడ్‌రూంలోనికి నెట్టేసి, ఆ గది బయట తలుపుకి తాళం వేశాను.

బాధతో విలవిలలాడి పోతూ తనను బ్రతికించమని ప్రాధేయపడ్డాడు... ప్రార్థించాడు.

నవ్వుతూ నిరాకరించాను.

అరిచి గోలచేస్తే చుట్టుప్రక్కల వాళ్ళు రక్షించకపోరని పెద్దగా "రక్షించండి! కాపాడండి!" అంటూ అరవసాగాడు. అతని గోడు ఎవ్వరూ వినకూడదని స్టీరియో టేపురికార్డర్ పెద్ద వాల్యూమ్‌తో ఆన్‌చేశాను అతని ప్రాణం పోవడానికి నిముషాల వ్యవధి పూర్తి కావొచ్చింది.

టేపురికార్డర్ సౌండ్ కొంచం తగ్గించి, బెడ్‌రూం తలుపులకు వేసిన తాళం తీసి లోనికి వెళ్ళాను. నిస్సహాయంగా నా వైపు చూస్తున్నాడు. అతను ఏడుస్తున్నాడు. నాకు నవ్వొచ్చింది. నా కాళ్ళు పట్టుకుని కాపాడమని అర్థించేకు ప్రయత్నించాడు. అతనికి కాస్త దూరంగా నిలబడ్డాను. తననెందుకు చంపుతున్నావో చెప్పమన్నట్లు సైగలు చేసాడు.

విశ్వమోహన్! నువ్వు నా మొగుడివి... పైగా మగాడివి. నేను నీ నుంచి విడాకులు పొందితే నిన్ను మరే స్త్రీ పెళ్ళాడదు. నీ నుండి దూరం కానిదే నా తండ్రిని బ్రతికించుకోలేను నేను! స్వార్థ, సంకుచితత్వ మనస్తత్వాన్ని కలిగివున్న 'నపుంసకుడివి' నువ్వు. నీలాంటి భర్త కోసం దౌర్భాగ్యపు బ్రతుకు జీవచ్ఛవంలా గడపడం కంటే, సౌభాగ్యం కోల్పోయిన నిర్భాగ్యురాలిలాగా నిలిచి తల్లిదండ్రుల ఋణం తీర్చుకోవడం ఉత్తమంగా నిశ్చయించుకున్నాను. నా మాటలన్నీ పూర్తిగా విని



## దావూద్ చిత్రం

ప్రముఖ స్మగ్లర్ వరదరాజ ముదలియార్ జీవితాన్ని ఆధారంగా 'నాయకన్' చిత్రం నిర్మిస్తే దుబాయిలో ఉంటున్న దావూద్ ఇబ్రహీం కథతో 'గేమ్' అనే చిత్రం తయారౌతోంది. 'నజీరుద్దీన్ షా' నాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రానికి 35 ఏళ్ళ దావూద్ ఇబ్రహీమే ఆర్థిక సహాయం చేస్తున్నాడట.

శాశ్వతంగా కళ్ళు మూసుకున్నాడు విశ్వమోహన్."

చెప్పడం పూర్తి అయినట్లు ధారాళంగా దివ్యకంటి వెంట కన్నీరు కారసాగింది. సోదర వాత్సల్యంతో ఆమె కన్నీరు తుడిచాడు యస్సై రవీంద్ర. ఆమె అభ్యంతర పెట్టలేదు. అన్నలా ముందుకి వచ్చిన రవీంద్ర అభిమానాన్ని అర్థం చేసుకుంది. తన తండ్రిని కాపాడమని స్వయంగా కోరింది. తండ్రి వుంటున్న పల్లె అడ్రస్ చెప్పి, తన మెడలోని మాంగల్యాన్ని తీసి యస్సై చేతికి అందించింది. రవీంద్ర ఆశ్చర్యపోయాడు.

"అతను ఈ తాళిని నా మెడలో కడుతున్న వేళ... మాతృస్థానానికి అర్హురాలిగా పట్టం గడుతున్నట్టు అందరు ఆడవాళ్ళలా పరవశ్యంతో పొంగిపోయాను. అతని వలన నాకు ఆ అదృష్టం లేదని తెలిసిన తరువాత కూడా జీవితంతో రాజీపడి బ్రతకడానికి అలవాటు పడ్డాను. అతని దృష్టిలో డబ్బుకి వున్న విలువ భార్యకి లేదని నిరూపించాడు. నన్ను తల్లిని చేయలేకపోయిన అతను కట్టిన మాంగల్యం, ఈనాడు నా తండ్రిని బ్రతికించుకునే కూతురిగా నన్ను మిగిల్చింది" అంది. ఆమె ఆంతర్యం గ్రహించిన రవీంద్ర మౌనంగా బయటికి వెళ్ళిపోయాడు. తండ్రిని అనారోగ్య స్థితి నుంచి కాపాడుకోగలిగింది దివ్య. కొన్నాళ్ళకి విశ్వ మోహన్ హత్యకేసు విచారణ పూర్తయ్యింది. దివ్యకు యావజ్జీవిత ఖైదు శిక్ష విధించారు. నేరస్తురాలిగా జైలుపాలైన దివ్య ఉద్యోగం పోయినా ఆమెకు రావలసిన పైకాన్ని తండ్రికి యిచ్చారు.

కష్టాల కాపురాన్ని కాలరాచుకున్నా కన్నవారికి ఉన్న ఈతిబాధల్ని తొలగించగలిగిన సంతృప్తితో జైలు జీవితాన్ని స్వేచ్ఛగా గడపసాగింది దివ్య.

# బాలమేధావులు

## అసమాన ప్రతిభావంతురాలు "మౌసమి చక్రవర్తి"

గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేసిన సాధారణ విద్యార్థికి "న్యూక్లియర్ ఫిజిక్స్" పరిచయం లేకపోవచ్చు.

వరల్డ్ అఫైర్స్‌లో ప్రావీణ్యం లేకపోవచ్చు.

భారత రాజ్యాంగాన్ని గురించి ఎక్కువగా తెలిసి వుండకపోవచ్చు.

...... ట్రిక్కీ మాథమాటిక్స్ అంత తక్కువ టైంలో సాధించ లేకపోవచ్చు.

ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే వున్నాయి. అన్నింటిలోనూ ప్రావీణ్యతను ఎవ్వరూ సాధించ లేరు. ఏదో ఒకటీరెండో అయితే సమస్యకాక పోవచ్చు.

......... కానీ!!!

ఆ ఏడు సంవత్సరాల అద్భుతం ఇవన్నీ చేస్తున్నదే!

ఎలా నమ్మటం అంటారు. అవునా!

పశ్చిమ బెంగాల్ "బోర్డ్ ఆఫ్ సెంకడరీ ఎడ్యుకేషన్ వాళ్ళు స్వయంగా ఆ అమ్మాయిని పరీక్షించి, కూలంకషంగా ప్రశ్నించి "1991"వ సంవత్సరంలో సెకండరీ ఎక్జామ్ రాయటానికి పర్మిషన్ ఇచ్చారు.

మౌసమీ చక్రవర్తి 7 సం.రాల క్రితం వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలోని "పురీలియా" (Purulia) లో జన్మించింది.

4,5 సం. వయసు నుండీ, అద్భుతాలను ప్రదర్శిస్తూనే వుంది. ఇపుడు ఏడు నుండి 8 వ సం. లోకి ప్రవేశిస్తున్నది.

న్యూక్లియర్ ఫిజిక్స్‌ను గురించి అనర్గళంగా మాట్లాడుతుంది.

కరెంట్ అఫైర్స్‌లో మంచి పరిజ్ఞానాన్ని ప్రదర్శిస్తూంది.

భారత రాజ్యాంగంలోని అనేక సెక్షన్‌లను వివరిస్తూంది. ట్రిక్కీ మాథ్స్ సెకెన్స్‌లో సాల్వ్ చేస్తుంది.

ఇవన్నీ ఒక ఎత్తు అయితే, ఈ ప్రతిభావంతు రాలు ప్రదర్శించే అద్భుతం మరొకటి వుంది.

టైప్ రైటర్ కీబోర్డ్‌తో ఆటలాడుతుంది. దాన్ని ఆడిస్తూంది.

ఆ అమ్మాయి తుఫాన్ స్పీడ్ చూచిన వాళ్ళ నోళ్ళు వెళ్ళబెడుతున్నారు.

*Astonishing speed of 46 words per minuite.* ఒక నిముషంలో 46 పదాలు.

నిజంగా ఈమె భారతావనికి వరం.

సెకండరీ ఎక్జామ్స్ రాసి స్కూల్ వదలుతున్న ఈ పాప వరల్డ్ రికార్డ్స్‌లో ఎక్కనుంది. 9 సం. కాలేజీకి వెళ్ళగలగడం ప్రపంచలోనే ప్రథమం.

ప్రస్తుతం కలకత్తా అంతా "మౌసమీ చక్రవర్తి" పేరు మారుమోగి పోతుంది.

ఆ అమ్మాయి ఉజ్వల భవిష్యత్తును త్వరలో మనందరం తిలకించి, పులకించ బోతున్నాం.

హెట్సాఫ్ మౌసమీ!

గుడ్‌లక్.

— శ్రీధర చంద్రశేఖర్ శాస్త్రి.

### కడుపులో బంగారం

ఒక నర్సింగ్‌హోమ్‌లో సంభాషణ:

పేషంట్: డాక్టర్ గారూ! మీరెంత మంచివారండీ! ఫీజు వద్దంటున్నారు.

డాక్టర్: మంచితనమా! పాడా! నీకాపరేషన్ చేస్తుంటే నీ కడుపులో నీవెప్పుడో పార బోయిన మింగిన బంగారుఉంగరం దొర కింది. ఇక ఫీజు దేనికి?

వి.వి. హరికృష్ణ